తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము

Telugu Literary And Cultural Association

# నూతనవత్సర నందన వనము

*Ramakanth Chakalikonda*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

### పల్లవి

నూతనవత్సర నందన వనమున
అతులితానందములు అందు గాక! ||నూతన||

### అనుపల్లవి

కలి వేంకటాపతి కరుణతో కొల్లలుగ,

కలిమి భాగ్యము మీపై కురుపు గాక! ||నూతన||

### చరణములు

అలమేలు మంగమ్మ అందరిని దయగొని

ఆయురారోగ్యములు నీయుగాక!
కలికి పద్మావతి కనుపాపగ మిమ్ము

కలకాలము కరుణ జూచు గాక! ||నూతన||

తెలియని, తెలిసిన తెల్సునా సభ్యులకు,

తిరుమలేశుని దయలు అందుగాక!

తెలుగు వారిని, మన తిరుమల రమణుడు,

తర తరములు గాచి బ్రోచుగాక! ||నూతన||

పోటీలు లేకుండ, ఒక టీముగ మనము,

టీయల్సియేలో మసలు గాక!
మేటి తెలుగు, మన మాతృ భాషోన్నతి,

మాట, చేతలలోన జరుగు గాక! ||నూతన||

ఆటలు, పాటలతో ఆటాను మన మిచట,

ఆటంకము లేక జరుపు గాక!
సాటి వారితో, మనము సమరస భావనతో,

సంతృప్తిగ జన్మ గడుపు గాక! ||నూతన||

నూతన సంవత్సర సుభాకాంక్షలతో,

మీ సఖుడు,
రమాకాంతరావు చాకలకొండ.

Post your comments on this article